# తప్పునాదే

## డి.విద్యేశ్వరి


**"సరళా! మామయ్యకిమందు, కాఫీ ఇచ్చావా?"**

"ఇంకా లేదక్కయ్యా, అలసటగా వుండి కాస్త నడుం వాల్చాను. అలాగే నిద్రపట్టేసింది. ఇదుగో, ఇప్పుడే కాఫీ కలుపుతున్నాను." "ఏమోనమ్మా, ఎవ రెవరికి ఏ వేళలో ఆ ముసలాయన మీద ప్రేమ పుట్టుకొస్తుందో చెప్పలేం. ఎంత చాకిరీ చేస్తున్నా ఇంకా ఏదో చెయ్యనట్టే మాట్లాడుతారు. వేళ తప్పితే ప్రాణం తీసేస్తారు. అయినా మందువేళ చూసు కుని పడుకొని లేస్తే పోయేదిగా!"

సరళ మూతి ముప్పై వంకర్లు తిప్పింది.

ఈవిడ పెద్దరికం నా మీద చూపి స్తోంది. మహిళాసభలో మీటింగు వుంది. నేను వెళ్ళకపోతే కొంపలు మునిగిపోతా యని పన్నెండు గంటలకి గుమ్మం దిగింది. మూడున్నరవరకు ఏంమీటింగో అడిగేవాడు లేకపోతే ఇష్టం వచ్చిన ఆటలు ఆడవచ్చును






తనలో తనే గొణుక్కుని కసిగా గ్లాసులు చెమ్చాలు చప్పుడు చేస్తూ కాఫీ కలపటం ప్రారంభించింది.

గదిలో మంచం మీద వున్న శివ రామయ్యకి అన్నీ వినిపిస్తూనే వున్నాయి. "ఈ పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పడిపోయేకన్నా చెవులు వినిపించక పోయినా, అసలు ఆలోచనలు లేకుండా మెదడు చచ్చుబడిపోయినా ఎంతో బాగుం డును" అని లక్షా తొంభైయ్యోసారి అనుకున్నాడు

వారం రోజులక్రితం శివరామయ్యకి పక్షవాతం వచ్చి కాలు, చెయ్యి పడి పోయాయి. మాటకూడా స్పష్టంగా లేదు. మొదటి రెండు రోజులు ముగ్గురు కొడు కులు, ఇద్దరు కోడళ్ళు ఇద్దరు కూతుళ్ళు, అల్లుళ్ళు చేసిన హడావిడి, వాళ్ళ ఆదుర్దా చూసి, అనుక్షణం తనని కనిపెట్టుకుని సేవచేసిన వాళ్ళ ప్రేమకి శివరామయ్య పొంగిపోయాడు.

"నా పిల్లలకి నా మీద ఇంత ప్రేమ వుండగా నాకింకేం కావాలి" అనుకుని తన బాధని కూడా మర్చిపోయాడు.

మూడో కోడలు పురిటికి వెళ్ళింది. డాక్టరు ప్రయాణం చెయ్యకూడదన్నారని రాలేదు. వార్త తెలిసిన తరువాత రెండు రోజుల్లో పొద్దున్నా, సాయంత్రం ట్రంక్ కాల్ చేసి, "మామయ్య ఎలా వున్నారు? నాకిక్కడేం తోచటంలేదని" అంటోందని చెప్తే, కోడలైనా కూతురులా ఆరాట పడుతోంది. అనుకుంటేనే కళ్ళు చెమ ర్చాయి.

మూడో రోజు సాయంత్రం నుంచి ఇంట్లో వాళ్ళ ప్రవర్తనలో ఏదో మార్పు కన్పించింది. ముందు అది తన భ్రమ ఏమో అనిపించింది. "ఇక మంచంమీద నుంచి లేవలేను" అనే భయంకరమైన ఆలోచన వలన తనలో కలిగిన అలజడి వల్ల తన మనసు ఎదుటివాళ్ళను గురించి వికటంగా ఆలోచిస్తోందేమో అను

కున్నాడు. ఇంకొక రోజు గడిచాక వాళ్ల ప్రవర్తన చిత్రంగా కన్పించటం తన భ్రమకాదని అర్థమైంది. ఇంతకుముందు వాళ్ళలో వున్న ఆదుర్దా, తనను గురించిన ఆందోళన క్రమంగా తనపట్ల ఉదాసీనంగా, విసుగుగా మారాయని గ్రహించటానికి శివరామయ్యకి ఎక్కువసేపు పట్టలేదు.

"అన్నయ్యా, నాన్నకి తగ్గుతుందంటావా? మళ్ళీ లేచి తిరుగుతాడా? ఎన్నాళ్ళని ఇక్కడవుండను ఆయనకి, పిల్లలకి చాలా ఇబ్బందిగా వుంటోంది. ఏమిటో! సుఖంగా తిని తిరిగేవాడికి ఈ జబ్బు వచ్చిపడింది. వెళ్ళలేక, వుండలేక మాకు సంకట పరిస్థితి వచ్చిపడింది." నాలుగోరోజు సాయంత్రం చిన్న కూతురు పెద్ద అన్నగార్ని అడిగింది.

"అది కాదురా తమ్ముడూ! పిల్లలకి పరీక్షలు జరుగుతున్నాయి. మేం మాత్రం ఎన్నాళ్ళని వుండగలం చెప్పు. అసలింతకీ డాక్టరుగారేమంటారు?

"ఏమంటారే! నాన్నకా డెబ్భై ఏళ్ళు దాటాయి పెద్ద వయసు, వచ్చిన జబ్బా పక్షవాతం.

"ఏం చెప్పలేను ఏం జరిగినా ఎదుర్కోటానికి మీరు సిద్ధంగా వుండాలి అన్నారు డాక్టరుగారు?"

పెద్దకొడుకు అక్కకి, చెల్లెలికి కలిపి సమాధానం చెప్పటం శివరామయ్యకి విన్పిస్తూనే వుంది. ఆ మర్నాడు ముఖాలు దిగులుగా పెట్టుకుని తండ్రి మంచందగ్గర కాస్సేపు కూర్చుని, ఇంటికి వెడతామని రోజూ వచ్చి చూస్తామని సైగలతో చెప్పి అక్కచెల్లెళ్ళిద్దరూ ఎవరింటికి వాళ్ళు వెళ్ళిపోయారు.

"చూసావా సరళా! ఇక్కడే వుంటే ముసలాయనకి సేవ చెయ్యాల్సివస్తుంది. మనకెందుకీ బాదరబందీ అని కూతుళ్ళిద్దరూ తప్పుకున్నారు. కోడళ్ళం-ఆయనకి సేవచెయ్యటం మనకి తప్పదని చేతల్లో చూపిస్తారు. అయినా, ఇంతకుముందు ఎన్నిసార్లు వాళ్ళ ఇల్లు పనివాళ్ళ మీద, పిల్లలమీద వదిలి ఊళ్ళకి వెళ్ళలేదు. ఒక్క ఊళ్ళో వుంటున్నా ఎలా దాటుకున్నారో!"

పెద్ద కోడలు సుందరి ఆడపడుచుల మీద ఒక విసురు విసిరింది.


"అంతా తెలివిగలవాళ్ళే అక్కయ్యా మనం తప్ప. అవసరం వచ్చినప్పుడే అసలు రంగులు బయట పడతాయి." తోటి కోడలుతో ఏకీభవించింది చిన్న కోడలు సరళ.

"ఏరా అన్నయ్యా! ఇంటి విషయం, పొలం విషయం నాన్న నీతో ఎప్పుడన్నా మాట్లాడాడా?" రెండో కొడుకు అన్నగార్ని అడిగాడు.

"మీకిద్దరికీ తెలియకుండా నాతో మాత్రం ఎలా చెప్తాడురా! శిస్తులు వచ్చినప్పుడన్నా పదిరూపాయలు ఎవరమన్నా ఎరుగుదుమా! అంతా ఆయనే చూసుకున్నాడు. ఆయనే ఖర్చు పెట్టుకున్నాడు. అసలా పొలం ఎంత వుందో, ఏం పండుతోందో ఎవరికి తెలుసు."

"ఆయన పద్ధతే అంత. అంతా తనే నిర్వహించాలనుకుంటాడు. ఇప్పుడు మనకేమీ తెలియదు. ఆపొలం చేసేవాడు ఏం చెప్తే అది నమ్మాల్సిందే. డబ్బంతా ఆయన ఏం చేసేవాడో, ఎక్కడన్నా బ్యాంక్‌లో వేశేవాడా?" మూడో కొడుకు సందేహం వెలిబుచ్చాడు.






"ఏమో! ఎవరికి తెలుసు. ఎవరికేం పెట్టాడో, ఏమిచ్చాడో, సంక్రాంతి పండగకి జతబట్టలు తప్ప మనకి ఆయన ఎప్పుడేమిచ్చాడు గనుక." పెద్దన్నగారి మాటలకి తమ్ముళ్ళిద్దరూ వంత పలికారు.

ముందర గదిలో ఎవరు ఏం మాట్లాడినా శివరామయ్యకి స్పష్టంగా విన్పిస్తోంది. మాటతోపాటు తనకి వినికిడి సరిగ్గా లేదని వాళ్లు అనుకుంటున్నారో, లేక తను విన్నా ఫరవాలేదని, అసలు వినాలనే వాళ్ళ మనసులో మాటలు బయట పెడుతున్నారో శివరామయ్యకి తెలియటంలేదు.

ఈ వారంలో ఆయనకి తన చిన్ననాటి స్నేహితుడు కృష్ణమూర్తి చాలా సార్లు జ్ఞాపకం వచ్చాడు. ఎక్కడో దూరంగా ఉద్యోగం చేస్తున్నప్పుడు, తరువాత రిటైరైపోయాక కూడా ఏడాదికి ఒకసారి ఆంధ్రదేశం వచ్చేవాడు. తప్పకుండా ఒకరోజు శివరామయ్యతో గడిపేవాడు.

"ఒరేయ్! శివుడు! మనం పెద్దవాళ్ళమయిపోయాం. కొన్ని బాధ్యతలు వాటితోపాటు బంధాలు కూడా వదిలించుకోవటం మనకే మంచిది. నిన్ను చూస్తుంటే ఒక సంవత్సరం కన్నా ఒక సంవత్సరం బంధాలు పెంచుకుంటున్నావు తప్ప విడిపించుకోవటం కన్పించటం లేదు. మన పిల్లలకి వాళ్ళ బరువు బాధ్యతలు తెలిసేటట్టు చెయ్యాలిగాని, ఇంకా మనమే వాళ్ళ కోసం, వాళ్ళ పిల్లలకోసం పాకులాడి, అన్నీ చెయ్యటం మంచిది కాదురా."

ప్రతిసారీ శివరామయ్యకి హితబోధ చెయ్యకుండా వదిలేవాడుకాదు.

"నా ఒంట్లో ఓపిక వుంది. చేసేందుకు వేరే పనేమీ లేదు. ఆ భగవంతుడేదో ఇంత ఇచ్చాడు. నా పిల్లలకి, నా మనుమలకేగదా నేనేం చేసినా, ఏం పెట్టినా!" తేలిగ్గా కృష్ణుడి మాట కొట్టిపారేసేవాడు తను.

"నీకున్నది పిత్రార్జితం, కనీసం నీ కొడుకులకైనా రాబడి వివరాలు తెలియటం అవసరం. లేకపోతే ఆస్తంతా నువ్వేదో ఖర్చు పెట్టేసుకుంటున్నావని

వాళ్ళు అపోహపడగలరు. పైగా కూతుళ్ళకి పెడుతున్నావని కొడుకులు, కొడుకులకే అంతా ఇస్తున్నావని కూతుళ్ళు అనుకుంటే వాళ్ళలో వాళ్ళకి అసూయలు పెరిగే ప్రమాదంవుంది. డబ్బు ఎంతైనా వెయ్యగలదు." ఒకసారి హెచ్చరించాడు కూడా!

ఆ రోజు తనెంత నవ్వుకున్నాడు! తనపిల్లలా, ఒకళ్ళంటే ఒకళ్ళు అసూయ పడేది. తన పిల్లలా తనని డబ్బుగురించి ప్రశ్నించేది! క్రమంగా ఆ ఆలోచనే దుర్భరంగా తోచింది. కాని ఈ రోజే మవుతోంది. కృష్ణుడు చెప్పినట్టే జరుగుతోంది.


"మనం పెంచిన పిల్లలకి, ప్రపంచంలో పరిస్థితులతోపాటు మారుతున్న మన సంతానానికి తేడా వుంటుంది. అందుకే నేను ఏ విషయంలోనైనా ఖచ్చితంగా వుంటాను. కూతుళ్ళకి ఇవ్వదల్చుకున్నది పెళ్ళిళ్ళకి ఇచ్చేశాను. వాళ్ళ సంసారాలు ఏర్పడ్డాక కొడుకులకి ఇవ్వగలిగినదేదో ఇచ్చాను. ఇష్టమైతే నాతో కలిసి స్వంత ఇంట్లో వుండవచ్చును. లేకపోతే వేరుగా వెళ్ళవచ్చునని చెప్పేశాను. పెద్దవాడు, నాలుగోవాడు నాతో వుంటారు. రెండోవాడు, మూడోవాడు ఆఫీసుకి దూరమౌతుందని వేరుగా వెళ్ళారు. అది సాకు మాత్రమేనని, వారి భార్యలకి ఉమ్మడికుటుంబంలో వుండటం ఇష్టంలేదని నాకు తెలుసు. అయినా నేనేమీ అడ్డుచెప్పలేదు. ఇప్పుడు అందరు వస్తూపోతూ వుంటారు ఆడపిల్లలైనా అంతే అన్నదమ్ములతో అభిమానంగా వుండవచ్చుగాని, వాళ్ళ బాధ్యతలు వీళ్ళమీద వెయ్యకూడదని నేనంటాను. అది నా సిద్ధాంతం నాతో వాళ్ళకి బాధలేదు, వాళ్ళ సమస్యలు నాకు అంటవు. కొడుకైనా, కూతురైనా ఈ సహాయం కావాలని గాని, నా సలహా కావాలని గాని అడిగితే కాదనను. నాలాగ నువ్వుకూడా ఎందుకుండలేవు?"

కృష్ణుడు తన పద్ధతిని అరడజను సార్లైనా అనేక రకాలుగా తనతో చెప్పాడు. అలా వుండమని తనకి బోధించాడు. అప్పుడు తానునవ్వుకున్నాడు. పిల్లలపట్ల వాడికి ఉండవలసిన ప్రేమాభిమానాలు లేవని, ఏది చేసినా డ్యూటీగా చేస్తాడని నొచ్చుకున్నాడు. తనకి పిల్లలమీద వున్న ప్రేమకి, తన పిల్లలకి తనమీద వున్న గౌరవానికి ఏదీ సాటి లేదని మురిసిపోయాడు.

కాని రెండేళ్ళనించి తనకి కొన్ని రకాల చికాకులు కలుగుతున్నా, పిల్లల కోసం అనుకుంటూ వాటిని భరిస్తూ వచ్చాడు. ఇవాళ మంచంలో పడ్డాక ఆ చికాకులు రావటం, తన పిల్లలే ఇలా మాట్లాడటం, ఇది ఎవరిలో లోపం అని ఆలోచించే అవసరం కలుగుతోంది.

"అమ్మా! ఇవాళ స్కూలు ఫీజు కట్టాలి"

"నన్నడుగుతావేం! నేనెప్పుడైనా నీకు డబ్బిచ్చానా, తోడు వచ్చానా, తాతయ్య నడుగు."




మొదట్లో కొడుకులకి వీలుకాదని, మనుమలు చిన్నవాళ్ళని ఆ టైముకి తను వాళ్ళవెంట వెళ్ళటం మొదలు పెట్టాడు.

"నువ్వు కట్టేశావా? డబ్బు ఇదిగో నాన్నా" అని కొడుకు ఇవ్వబోతే,

"ఒద్దులేరా, ఉండనీ" అన్నాడు. వాడి దగ్గర తను డబ్బు తీసుకోవటమేమిటి అనిపించింది.

ఆ తరువాత మనుమలందరికీ జీతం కట్టటం తన వంతయింది. మొదట్లో ఏం బాధగా తోచలేదు. కానీ ప్రతినెలా నలుగురికీ తనే జీతం కట్టాలంటే పంట డబ్బు చేతికి రాని నెలల్లో ఇబ్బందిగా వుండేది. తనకి డబ్బు చేతిలో లేకపోతే తోచదు. వడ్డీకి తెచ్చి పంట రాగానే తీర్చేవాడు. ఒక్కొక్కసారి పొలానికి పెట్టుబడి అవసరమయ్యేది. ఖర్చుఎక్కువైన కొద్దీ సం॥చివరలో అప్పుకూడా పెరిగేది. ఇంట్లోకి కూరలు, పళ్ళుకొంటే తను ఎవర్నీ డబ్బు అడిగేవాడుకాదు.

కనుపాప కరువయిన....

లక్షాధికారి లక్ష్మణరావ్ గారికి ఓ కన్నుపోయింది. దాని స్థానంలో ఓ గాజుకన్ను- చాలా డబ్బు ఖర్చుచేసి పెట్టించుకున్నాడాయన. ఆ కన్ను ఎంత సహజంగా ఉందంటే రెండింట్లో ఏది గాజు కన్నో ఎవరూ చెప్పలేకపోయారు.

ఓ రోజు చాలా బీద పరిస్థితిలో ఉన్న అతని స్నేహితుడొకడు అతని దగ్గరకొచ్చాడు.

"నాకు అర్జంటుగా అయిదువేల రూపాయలు అప్పుకావాలిరా! ఆరు నెలల్లో తీర్చేస్తాను! నువ్వు కాదంటే నాకింక వేరే గత్యంతరం లేనేలేదు:" అన్నాడతను దీనంగా.

లక్ష్మణరావ్ ఓ క్షణం ఆలోచించాడు.

"సరే- ఇస్తానుగానీ- నువ్వో విషయం చెప్పగలగాలి! నారెండు కళ్ళల్లో ఏది గాజు కన్ను?"

స్నేహితుడు ఏ మాత్రం తడుముకోకుండా ఠక్కున చెప్పేశాడు.

"ఎడమకన్ను"

లక్ష్మణరావ్ అయిదు వేలు ఇస్తూ "ఎలా కనుక్కోగలిగావ్?" అనడిగాడు.

"అందులో కష్టమేముంది? ఆ కంట్లోనే కొంచెం మానవత్వం జాలీ కనబడుతున్నయ్-"

చెప్పాడు స్నేహితుడు-

రెండు తెల్పు

పర్సనల్ సెక్రటరీ ఉద్యోగానికి ఇంటర్‌వ్యూ జరుగుతోంది.

"రెండూ, రెండూ ఎంత?" అడిగాడు ఓ అధికారి మొదటి అమ్మాయిని.

"నాలుగు!" అందా అమ్మాయి.

రెండో అమ్మాయి ఓ క్షణం ఆలోచించి "ఇరవై రెండు అంది.

మూడో అమ్మాయి కాసేపు ఆలోచించి "అయితే నాలుగు. లేపోతే ఇరవై రెండు" అంది.

ఇంటర్‌వ్యూ చేసే అధికారి అక్కడే కూర్చున్న బాస్‌కి వాళ్ళ గురించి వివరించాడు.

"మొదటి అమ్మాయి ఉచితమైన సమాధానం చెప్పేసింది. రెండో అమ్మాయి మనమేదో ట్రిక్ ప్లే చేస్తున్నా మనుకుంది. మూడో అమ్మాయి ఎందుకయినా మంచిదని రెండు సమాధానాలు చెప్పేసింది. మరి వీళ్ళ ముగ్గురిలో ఎవరిని సెలక్ట్ చేస్తారు?

బాస్ ఏ మాత్రం తడుముకోకుండా జవాబిచ్చాడు.

"తెల్లగా, బాగా పుష్టిగా, సెక్సీగా ఉంది చూడండి. ఆ అమ్మాయిని సెలక్ట్ చేస్తున్నాను."

రోజూ మార్కెట్ వైపువెళ్లే అలవాటున్న తనకి ఇంకాకొన్ని చెప్పుకోడానికి చిల్లర ఖర్చులనేవి తప్పేవికావు.

కూతుళ్ళ పిల్లలు, కొడుకుల పిల్లలు అందరితో తనకి కాలక్షేపం. వాళ్ళకి పాఠాలు చెప్పటం, వాళ్ళతో కబుర్లు చెప్పటం తన దిన చర్య.

"అమ్మా నాన్నా సెకండ్‌షోకి వెడతారు. సినిమాకి వెడదాం, మాకుతోడురా తాతయ్యా" మనుమరాలు అడిగితే కాదనలేదు మొదట.


రానురాను పెద్దవాళ్ళ సినిమాలు, పిల్లల సినిమాలు వేరయి, పిల్లలకి తాతయ్యతో సినిమాకి వెళ్ళటం అలవాటుగా మారింది.

"మీ పిల్లల్ని సినిమాకి తీసుకెడుతున్నాను, డబ్బియ్యండి" అని తను వాళ్ళని అడగలేదు. వాళ్ళంతట వాళ్ళెన్నడూ టికెట్లు ముందు తెప్పించాలన్నా, పిల్లలు వెడుతున్నా డబ్బియ్యలేదు. నెలకి ఒకసారయినా పదిమంది . మనుమలతో సినిమా అంటే మాటలు కాదుకదా— ఈ ఖర్చులన్నీ తాను ఎక్కడినుంచి, ఎలా నిర్వహిస్తున్నాడని వాళ్ళు అనుకుంటున్నారనే ఆలోచన అప్పుడు రాలేదు. ఇప్పుడు వచ్చినా తను ప్రశ్నించే స్థితిలోలేదు.

మనుమలు సరదాపడి 'తాతయ్యా అది కావాలి, ఇది కావాలి' అంటే తను కాదనలేక పోయేవాడు. 'అన్నీ తాతయ్యని అడుగుతున్నారెందుకని' వాళ్ళ తల్లిదండ్రులువాళ్లనిఎప్పుడూ అనలేదు. పైగా "వాళ్ళతాతయ్యని అడక్క ఇంకెవర్ని అడుగుతారంటూండేవారు. ఇలాంటి సన్నివేశాలు ఒకటి, రెండు కృష్ణుడి కంట బడ్డాయి. తను వడ్డీకి అప్పు తెచ్చే సంగతి ఎలాగో పసికట్టాడు. తనని ఒక మాటు తీవ్రంగానే మందలించాడు.

"ఈ చిక్కు నువ్వు ఆ పొలంవాళ్ళకి పంచితే ఉండక పోయేది. పిత్రార్జితం అంతా నువ్వే ఖర్చు పెట్టుకుంటున్నా వనే బాధ వాళ్ళకి లోపల వున్నట్టుంది. అందుకే పిల్లల నెపంతో కొన్ని ఖర్చులు నీకు అప్పు చెప్పారు. వాళ్ళతో ముఖాముఖీ మాట్లాడి ఏటాకొంత డబ్బు వాళ్ళ





కియ్యి కూతుళ్ళకి మనుమలకి నీ వీలును బట్టి ఏపండుగకో నీకు తోచింది చేతిలో పెట్టు. ఈ అప్పులు, వడ్డీలు నీకు తప్పతాయి."

ఆ రోజు తనేమను కున్నాడు! తన కొడుకులుడబ్బుకి ఆశపడేవాళ్ళన్నందుకు కృష్ణుడిమీద కోపం తెచ్చుకున్నాడు. తన పిల్లలకి. తనకి మధ్య గోడ కడుతున్నాడని అనుమానించాడు. కాని ఈ రోజేమయింది. కృష్ణుడు చెప్పిందే నిజమయింది. తను వాళ్ళతో ఆస్తి గురించి మాట్లాడలేదని వాళ్ళకి కోపంగా వుంది. అలా ఎందుకుండాలి? తనకి మాత్రం తన తండ్రిచెప్పాడా? తనే నాడైనా ఇలా అనుకున్నాడా? తను స్కూలు టీచరుగా చేసినా తనజీవితంలోంచి తండ్రికి పండో కాయో తెచ్చి ఇచ్చాడే కాని, ఆయన నుంచి ఏమైనా ఆశించాడా? తనకి పెట్టలేదని. చెప్పలేదని అనుకున్నాడా? తనలాగే తన పిల్లలు కూడా ఆలోచిస్తారని భ్రమపడ్డాడు. కాని కృష్ణుడి మాటలే నిజం. "మన ఆలోచనలు వేరు. మన రోజులు వేరు. పిల్లల అభిప్రాయాలు వేరు" అనేవాడు. ఆ మాటలకి అర్థం ఇప్పుడు తెలుస్తోంది.

సరళ కంఠం గట్టిగా వినపడడంతో శివరామయ్య ఆలోచనలు తెగిపోయాయి.

"వెధవ కొంప, వెధవ కొంపాని! లంకంత కట్టిపారేశారు. పనిమనిషి రాకపోతే ఊడవలేక నడుం పడిపోతోంది. వీలూ, చాలూ లేని ఊరంత గదులు."

"ఊరుకో సరళా. అరిస్తే ఇంకాస్త నీరసం రావటం తప్ప ఫలితమేమిటి? అయినా ఇల్లంతా నువ్వే ఊడవాలా? పిల్లలెవరినైనా కొన్ని గదులు ఊడవమను. చక్కగా గిరిధర్ వాళ్ళ లాగా రెండుపోర్షన్స్‌గా కట్టుకుంటే బాగుండేది. అవసరమున్న గదులే వాడు కోవచ్చు. ఎవరికి వాళ్లు వుండాలనుకున్నా వీలుగా వుంటుంది."

"అంతేలెండి. అదృష్టం వుండాలి. ఇల్లు కట్టేటప్పుడు మీరు వెంట వున్నారుగా. వీలుగా కట్టించు కోవాలని మీకు మాత్రం తోచిందా?"

"నాకు తోచినా, తోచక పోయినా ఒకటే. ఆయన ఎవరిమాటైనా వినేవాడు




కనుకనా?"

'చివరికి తను కట్టించిన ఇల్లుకూడా వీళ్ళకి నచ్చకుండా పోతోంది. పిల్లలంతా వున్నప్పుడు కూడా ఇరుకుగా వుండకూడదని విశాలమైన గదులు, పెద్దహాలు, చుట్టూ కోటా అన్నీ తను ముచ్చట పడి వేయించాడు. తన ప్లాను చెప్పినప్పుడు వీళ్లెవరూ మాట్లాడలేదు. నువ్వు చెప్పిందే బావుందని తలవూపారు. పెద్దకొడుకు, కోడలు ఇంకేం అనుకుంటున్నారో రెండు వాటాలుగా కట్టి వుండాల్సిందిట. అంటే వీళ్ళకి విడిగా వుండాలనే కోరిక కూడా వున్నట్టుంది. రేపు, ఒక వేళ తనకేమైనా అయితే, తను పోగానే, ఇల్లు అమ్మేసి ఎవరివాటా వాళ్లు తీసుకుని విడిపోతారా?

ఆ ఆలోచనే శివరామయ్య గుండెల్లో ముల్లులా గుచ్చుకుంది. 'అలా జరక్కముందే ఎలాగో ఒకలా ఇల్లు, పొలం గురించి తను పిల్లలకి చెప్పాలి. తను ఒక్కడే కావటంచేత తన తండ్రి తరువాత ఆస్తి మొత్తం తనకే వచ్చింది. ఇప్పుడలా కాదు. రేపు తన తరువాత వీళ్ళలో ఎలాంటి పొరపొచ్చాలు రాకూడదు. అందుకే ఏదో ఒకటి చెయ్యాలి.

పిల్లల్ని ఎప్పటికీ తన రక్షణలో వుంచి కాపాడాలనుకోవటం, వాళ్ళని చిన్నవాళ్లుగానే భావించటం; కృష్ణుడు చెప్పినట్టు చాలా పొరపాటు. ఆ పొరపాటుకి ఫలితాలు ఇలాగే వుంటాయి. మారే పరిస్థితులతోపాటు అభిప్రాయాలు, ఆలోచనలు మారతాయని గుర్తించక పోవటం — నిజంగా తప్పునాదే — ఈ తప్పుని ఇప్పుడైనా దిద్దుకోవాలి!

ఆలోచనలతో అలసిపోయిన శివరామయ్య నిస్త్రాణతో కళ్ళు మూసుకున్నాడు.



